క్లుప్తంగా

జూదరుల అరెస్టు

మద్దిపాడు: మండలంలోని వెల్లంపల్లి సరిహద్దులో కోత ముక్క ఆడుతున్న ఆరుగురిని సెబ్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారి నుంచి రూ.17310 నగదు స్వాధీనం చేసుకుని మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న ఇద్దరు అరెస్టు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి పరిధిలో అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నాగన్నపాలేనికి చెందిన తిప్పినేని శ్రీనివాసరావు 22 క్వార్టర్ బాటిళ్లు, మేదరమెట్లకు చెందిన మన్నం మల్లికార్జున రావు 40 బాటిళ్ల బ్లాక్‌లో అమ్మడానికి తీసుకెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై ఎక్సైజ్ యాక్ట్ నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చీమకుర్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం రేపు

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు కమిషనర్ షేక్ ఫజులుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్‌లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

పేస్ విద్యార్థులకు అవగాహన

ఒంగోలు: రోడ్ మ్యాప్ ఫర్ డిజిటల్ స్కిల్లింగ్‌పై స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రీజనల్ లీడ్ అకాడమీ అండ్ గవర్నమెంట్ రిలేషన్స్ రిసోర్సు పర్సన్ బి.ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో సాంకేతిక నైపుణ్యాలను ఎలా సంపాదించుకోవాలి? ప్రభుత్వ పథకాలు, నిధుల ఆవశ్యకత ఎలా ఉంటుంది? వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలను డిజిటల్ స్కిల్ సంపాదించుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను వివరించారు. కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి తదితరులు హాజరయ్యారు.

బీజేపీకి భయపెడుతున్న టీడీపీ



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ఒంగోలు టౌన్: బీజేపీ బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ భయపడిపోతుందని, గట్టిగా ఎదుర్కొలేకపోతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఒంగోలులోని సుందరయ్యభవన్‌లో జరిగిన సీపీఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేక హోదా గురించి గళం విప్పినందుకే ఎంపీ గల్లా జయదేవ్‌పై బీజేపీ కక్ష పూరిత ధోరణితో వ్యవహరిస్తుందని చెప్పారు. గల్లా వ్యాపారాలపై బిజేపి ఈడీ దాడులు చేయిస్తుందని ఆరోపించారు. మన రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా, పరిశ్రమలు రాకుండా బీజేపీ అడ్డుకుంటుందని, రానున్న ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ యుటీఎఫ్ నిర్వహించిన ఉపాధ్యాయుల సదస్సుకు తెలుగుదేశం పార్టీ ముఖం చాటేయడాన్ని తప్పుపట్టారు. ఉద్యోగ ఉపాధ్యా సంఘాలకు ముఖం చూపించడానికి తెలుగు దేశం పార్టీ భయపడుతున్నట్లు స్పష్టం అవుతుందని చెప్పారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, రాష్ట్ర కమిటి సభ్యులు పూనాటి ఆంజనేయులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
ఒంగోలు డివిజన్
90102 24456 90103 57744
90102 02762 90102 02856
Office mail : sakshiongads@gmail.com

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి


ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు రూరల్: అర్హులందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని వలేటివారిపాలెం గ్రామానికి మంజూరైన ఇళ్ల పట్టాలను సోమవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సర్పంచ్ ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బాలినేని మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీలో సాంకేతిక సమస్య కారణంగా కొంత ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం అన్ని సౌకర్యాలు కల్పించి మంచి లే అవుట్లలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు అందిస్తున్నామని, లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులకు ఎటువంటి పరిస్థితుల్లో సంక్షేమ పథకా ఆగకూడదని, ఇంకా ఎవరైనా ఉంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చుండూరి రవిబాబు మాట్లాడుతూ గ్రామంలో పట్టాలివ్వడం కోసం రెండేళ్ల క్రితం ప్రణాళికబద్ధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని, సాంకేతిక కారణాలతో ఆలస్యమైందన్నారు. బాలినేని చొరవతో సమస్య తీరిపోయి నేడు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నియోజకవర్గంలో 30వేల నుంచి 40 వేల ఇళ్ల పట్టాలను అందిస్తున్నారని ఇలాంటి నాయకుడిని మనం మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వలేటివారిపాలెంలో నేడు 100 ఇళ్ల పట్టాలను అర్హులకు అందిస్తున్నామన్నారు. జెడ్పీటీసీ కోమలేశ్వరి, ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, ఒంగోలు తహసీల్దార్ పసుపులేటి మురళి, ఒంగోలు ఎంపీడీఓ పి.అజిత, సర్పంచ్ ఉషారాణి, వైస్ ఎంపీపీ ఉషారాణి, నాయకులు నలమోతు రాఘవరావు, కార్యదర్శి రంగారెడ్డి, హౌసింగ్ బోర్డు డీఈ నారాయణరెడ్డి, ఏఈ పృథ్వీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో మంచినీటి పథకాన్ని బాలినేని ప్రారంభించారు.

రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం

- రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి


కొత్తపట్నంలో స్థానికులతో మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: కొత్తపట్నం మార్కెట్ యార్డు నుంచి కె.పల్లెపాలెం బీచ్ వరకు ఆర్అండ్‌బీ నిధుల రూ.2.75 కోట్లు మంజూరయ్యాయి. ఈ నెల మొదటి వారంలో రోడ్డు పనులు ప్రారంభించారు. కె.పల్లెపాలెంలో సిమెంట్ డబుల్ రోడ్డు ప్రారంభమై పూర్తి కావస్తుంది. అయితే కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో రోడుడ్కు ఇరువైపులా చిరువ్యాపారాలు ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్నారు. వీరిలో కొంత మంది రోడ్డు వేయడానికి నిరాకరిస్తున్నారు. బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం తీస్తేనే తాము ఆక్రమణలు తొలగిస్తామని భీష్మించారు. ఈ విషయాన్ని నాయకులు ఆదివారం బాలినేని దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాలినేని స్పందించి ప్రజలకు ఉపయోగపడే పని చేయాలని, విగ్రహాన్ని తొలగించాలని కార్యకర్తలకు సూచించారు. సోమవారం ఉదయం వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించారు. సోమవారం పట్టాల కార్యక్రమానికి వెళ్లి వచ్చేటప్పుడు బాలినేని రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రోడ్డు ఎంత వరకు ఉందో అంత వరకు ఆక్రమణలు తొలగించాలని, రోడ్డు కోసం మేమంతా సహకరిస్తామని బాలినేనితో మాట్లాడారు. బాలినేని మాట్లాడుతూ మీకు ఏ విధంగా రోడ్డు కవాలో ఆ విధంగా వేసుకోండని సూచించారు.

కబడ్డీలో విజేతగా మైనంపాడు జట్టు


మెమొంటో అందుకుంటున్న మైనంపాడు జట్టు

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కబడ్డీ పోటీల్లో సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ హైస్కూలుకు చెందిన జట్టు విజేతగా నిలిచింది. సోమవారం చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన ఫైనల్ పోటీల్లో బండ్లమూడి జట్టుపై మైనంపాడు జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణ చంద్ర చేతుల మీదుగా మెమొంటో అందించారు. మైనంపాడు డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ పీఈటీ రవికుమార్‌ను, క్రీడాకారులను అభినందించారు.

ఎంఎస్‌పీ నగర అధ్యక్షునిగా విల్సన్


ఎంపికైన నూతన కార్యవర్గం

ఒంగోలు: మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) నగర అధ్యక్షునిగా గద్దల విల్సన్ మాదిగ ఎంపికయ్యారు. ఎంఎస్‌పీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి తిరువీధి బాబు మాదిగ నేతృత్వంలో ఒంగోలు నగర నూతన కార్యవర్గ ఎంపిక నిర్వహించారు. అధ్యక్షునిగా గద్దల విల్సన్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుట్టి వెంకట్రావు మాదిగ, ఉపాధ్యక్షునిగా చాట్ల బ్రహ్మయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గంగవరపు అంకయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా చాట్ల రాజేష్ మాదిగ, కోశాధికారిగా గంగవరపు సామేలు మాదిగ, సభ్యులుగా జి.సాల్మన్ మాదిగ, పి.కుమారి, పి.సుప్రజ, టి.జయరాజ్, ఎం.ప్రకాష్, బి.సురేష్, టి.వెంకటేష్, ఎం.జగదీష్, పి.బాబు తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు తోరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామ, మండల, నియోజకవర్గాల కమిటీ నిర్మాణంలో భాగంగా ఒంగోలు నగర కమిటీ నియమించామన్నారు. మాదిగ జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ అని, అతి త్వరలోనే మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాధించుకుని తీరుతామన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు అర్బన్: ప్రభుత్వ పెన్షనర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు సోమవారం కలెక్టరేట్ వద్ద దర్నా నిర్వహించారు. దీనిలో నాయకులు మాట్లాడుతూ పెన్షనర్ల పెండింగ్ డీఆర్ బకాయిలు చెల్లించాలని, అడిషనల్ క్వాంటమ్ 70 సంవత్సరాలకు 10 శాతం, 75 సంవత్సరాలకు 15 శాతం పెంచాలని కోరారు. ఈహెచ్ఎస్ ద్వారా అన్నీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు అన్నీ వ్యాధులకు నగదు రహిత వైద్యం అందించాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు బడే అంకిరెడ్డి, రామ్మోహన్‌రావు, శరత్‌బాబు, రామకోటేశ్వర రావు, కరిముల్లా, హనుమంతరావు, వెంకట్రావు, పిచ్చయ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బధిరులు బ్యాంక్‌లాగ్‌పోస్టుల భర్తీ వెంటనే చేయాలి

బధిరుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్పందనలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి 2022–23 సంవత్సరానికి సంబంధించి బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీకి మెరిట్ లిస్టును ప్రకటించారని దాన్ని వెంటనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీఅందజేశారు. వికలాంగుల కోసం రిజర్వేషన్ ప్రకారం ఖాళీలను భర్తీ చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

గిద్దలూరు రూరల్: ప్రతి క్రీడాకారుడు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కమిషనర్ వై.రామకృష్ణయ్య అన్నారు. ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించిందని గుర్తుచేశారు. ఎంపీడీఓ హేమలత, నిర్వాహకులు గుర్రం శోభన్‌బాబు, శ్రీనివాసరెడ్డి, సచివాలయం టీపీఓ రాజారెడ్డి , పీఈటీ ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యంలో పోషక విలువలు

- ఒంగోలులో ఎఫ్‌సీఐ అవగాహన ర్యాలీ


బియ్యంపై అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌సీఐ అధికారులు

ఒంగోలు సబర్బన్: ఫోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు వీడాలని భారత ఆహార సంస్థ ఒంగోలు బ్రాంచ్ అధికారులు సూచించారు. ఈ మేరకు ఫోర్టిఫైడ్ రైస్(ఎఫ్ఆర్‌కే బియ్యం)పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం ఎఫ్‌సీఐ అధికారులు ఒంగోలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఫోర్టిఫైడ్ రైస్ అంటే ప్లాస్టిక్ రైస్‌గా ప్రజల్లో అపోహలు ఉన్నాయన్నారు. వాటిని తొలగించేందుకే అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కొప్పోలు రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని ఫోర్టిఫైడ్ రైస్‌లో ఉండే పోషకాలు, వాటితో కలిగే ప్రయోజనాల గురించి సిబ్బంది, తల్లులకు వివరించారు.

ఉత్తమ హెచ్‌ఎంకు ఘన సన్మానం


చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నగేష్ తదితరులు

మార్కాపురం టౌన్: నూరు వసంతాల చరిత్ర కలిగిన మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి 50 వేల రూపాయల విరాళాన్ని అందిస్తానని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న మార్కాపురం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డిని 27వ బ్లాక్ కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు టి.బాలసుబ్బారావు, కాంట్రాక్టర్ డి.వెంకటేశ్వర్లు, 31వ బ్లాక్ నాయకులు మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లిం ఐక్యతే లక్ష్యం


హిందూ ముస్లిం ఐక్యత గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న జైహో నాయకులు

ఒంగోలు టౌన్: దేశంలోని హిందూ ముస్లిం ప్రజల ఐక్యతే లక్ష్యంగా జైహో సంస్థ జాతీయ స్థాయిలో పనిచేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి ఆంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ ముష్కరులకు వ్యతిరేకంగా రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్‌లు అలుపెరుగని పోరాటాలు చేశారని ఆయన చెప్పారు. ఒకరు భగవద్గీతను, మరొకరు పవిత్ర ఖురాన్‌ని పఠిస్తూ చిరునవ్వుతో ఉరికంభాన్ని ముద్దాడి ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. దేశంలో హిందూ ముస్లింల మధ్య ఐక్యత స్థాపించమే మా లక్ష్యం, ఇదే మా చివరి కోరిక, మా స్మృతి చిహ్నం కూడా అదే అంటూ అంతిమ సందేశం ఇచ్చిన ఆ మహావీరుల ఆశయాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతోన్మాదంతో దేశ ప్రగతి కుంటు పడుతుందని, దేశంలో అశాంతి ప్రబలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని తరిమికొట్టాలని జైహో నాయకులు ఎంఏ సాలార్ పిలుపునిచ్చారు. మతం వేరు, మత విశ్వాసాలు వేరు, మతోన్మాదం వేరని ఆయన వివరించారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ దేశాభివృద్ధికి పాటుపడేదే నిజమైన మతం అని స్పష్టం చేశారు. అనంతరం హిందూ ముస్లిం ఐక్యతను చాటిచెప్పే గోడపత్రికలను ఆవిష్కరించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులతో శాంతి ప్రతిజ్ఞ చేయించారు. జాలాది మోహన్, షేక్ అబ్దుల్ సత్తార్, అంకమ్మ, పవన్, కళ్యాణ, విక్రమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సింగరాయకొండ బ్రాంచ్, బస్టాండ్ దగ్గర, ట్రంక్ రోడ్డు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101.
ఫోన్ : 82100 09657. ఇ-మెయిల్ : ubin0805092@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

వీరి నుండి — తేది.23.01.2024
శ్రీ రాజీవ్ చక్రవర్తి, ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ తరఫున
SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
దిగువ వారికి

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద దిగువ తెలుపబడిన తేదీన డిమాండ్ నోటీసును పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ క్రింది ఆస్తిని దిగువ తెలుపబడిన తేదీన లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకోవడమైనది.
అస్తులను స్వాధీనం చేసుకొన్నప్పటికీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి మీరు బకాయి పడిన మొత్తం బకాయి సొమ్ము చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 దినముల తర్వాత ఈ క్రింది అస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ క్రింది తెలిపిన రిజర్వు ధరకు విక్రయించుటకు ఆవశ్యకమైనది.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును. మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం ద్వారా లేదా బ్యాంకుకు అంగీకారమైన నియమ & నిబంధనల ప్రకారం, ఇ-వేలం ద్వారా సదరు అస్తులు అమ్మబడును.
ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను.
మీరు అట్లు తెలియపరచనిచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు అస్తులు విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును.
ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు దిగువ తెలుపబడిన తేదీన డిమాండ్ నోటీసులో సూచించబడిన బకాయి మొత్తం అమ్మకం కొరకు కొటేషన్లు లేదా టెండర్లు ఆహ్వానిస్తూ / బహిరంగ వేలం కొరకు ప్రకటన ప్రచురించిన తేదీన లేదా అలోగా పూర్తిగా చెల్లించినచో, ఇందు షెడ్యూలులో తెలిపిన అస్తులపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది.

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ చిన్ని శివ సాయి ప్రసాద్, తండ్రి. సిహెచ్ వీర రాఘవులు, డి.నెం.12-4-17, పాత బంకు వీధి, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-523105. 2) శ్రీమతి చిన్ని వెంకట నాగ శైలజ, భర్త. చిన్ని శివ సాయి ప్రసాద్, డి.నెం.12-4-17, పాత బంకు వీధి, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-523105. 3) శ్రీ ఐస్కాల వెంకట గణేష్ కుమార్, తండ్రి. ఐ లక్ష్మీ నారాయణ, డి.నెం.2-87, కారేటి వారి వీధి, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.
రిజర్వు ధర : రూ.10,20,000/- (అక్షరాల పది లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 17.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, విప్పగుంట రోడ్, సమీప డోర్ నెం.23-2-15, సర్వే నెం.186/2బి లో 240 చ॥గు॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి చిన్ని వెంకట నాగ శైలజ గారికి చెందినది. హద్దులు : తూర్పు : సర్రా వర్షలాలు గారి భూమి, విస్తీర్ణం 36.3 అ॥లు, పడమర : 24 అ॥ల రోడ్, విస్తీర్ణం 36.3 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.15 స్థలం, విస్తీర్ణం 39.1 అ॥లు, దక్షిణం : వీన మాలకొండ రాయుడు గారికి చెందిన ప్లాట్ నెం.13 స్థలం, విస్తీర్ణం 59.6 అ॥లు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.10,20,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ దేవూరి వెంకటేశ్వర్లు, తండ్రి. డి బ్రహ్మయ్య, ఇంటి నెం.1-170, సోమరాజుపల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మనోసం వెంకటరావు, తండ్రి. ఎమ్ వెంకటేశ్వర్లు, డి.నెం.1-140, సోమరాజుపల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
రిజర్వు ధర : రూ.12,24,000/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 31.08.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, కొండముడుసుపాలెం గ్రామం, ప్లాట్ నెం.లు. 155 & 191, సర్వే నెం.87, 92/ఏ4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1 93/2 మరియు 89 లో 240 చ॥గు॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ దేవూరి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ॥ల బజారు, విస్తీర్ణం 24 అ॥లు, పడమర : 24 అ॥ల బజారు, విస్తీర్ణం 24 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.154 మరియు 192, విస్తీర్ణం 90 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.156 మరియు 190, విస్తీర్ణం 90 అ॥లు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.12,24,000/-

3) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కనుకుర్తి వెంకటరావు, తండ్రి. కనుకుర్తి లక్ష్మీ నరసింహం, ఇంటి నెం.4-117, యస్‌వి కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుండాల విజయభాస్కర్ రెడ్డి, తండ్రి. గుండాల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
రిజర్వు ధర : రూ.14,28,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లి గ్రామం @ బొమ్మలాటపల్లి, సర్వే నెం.55 లోని ప్లాటు నెం.50 మరియు 51 లలోని 480 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి ప్లాటు యావదాస్తి శ్రీ గుండాల విజయభాస్కరరెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాటు నెం.లు 60 మరియు 61 ల స్థలము, పడమర : 20 అడుగులు వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.52 యొక్క స్థలము, దక్షిణం : 30 అడుగులు వెడల్పు రోడ్డు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,28,000/-

4) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీమతి కొట్టే వరలక్ష్మి, తండ్రి. కె వీర రాఘవులు, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ బాపట్ల హరి ప్రసాద్, తండ్రి. బి అంజనేయులు, పెద్ద గొల్లపాలెం గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101, 3) శ్రీ సర్రా రామకోటయ్య, తండ్రి : ఎస్ శేషయ్య, సోమరాజుపల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
రిజర్వు ధర : రూ.12,24,000/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 30.08.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, కొండముడుసుపాలెం గ్రామం, ప్లాట్ నెం.లు.158 & 188, సర్వే నెం.87, 92/ఏ4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/6, 86/1, 93/1, 93/2 మరియు 89 లో 240 చ॥గు॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ బాపట్ల హరి ప్రసాద్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 24 అ॥ల బజారు, విస్తీర్ణం 24 అ॥లు, పడమర : 24 అ॥ల బజారు, విస్తీర్ణం 24 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.157 మరియు 189, విస్తీర్ణం 90 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.159 మరియు 187, విస్తీర్ణం 90 అ॥లు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.12,24,000/-

5) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కోటు ప్రసాద్, తండ్రి. కోటు రమణయ్య, ఇంటి నెం.1-98, రామన్నపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా-523109. 2) శ్రీమతి అత్తంటి భారతి, భర్త. ఎ. నాగేంద్రరావు, 24-2-65, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105.
రిజర్వు ధర : రూ.17,32,000/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై రెండు వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 24వ వార్డు, సమీప డి.నెం. 24-2-67/3, అసెస్‌మెంట్ నెం.1033015324, సర్వే నెం.81/16 లో 169 7/9 చ॥గు॥ల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి అత్తంటి భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 23.6 అ॥లు, పడమర : అత్తంటి శ్రీహరి నాయుడు గారి ఇల్లు, విస్తీర్ణం 23.6 అ॥లు, ఉత్తరం : అత్తంటి శ్రీనివాసరావు గారి స్థలం, విస్తీర్ణం 65 అ॥లు, దక్షిణం : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 65 అ॥లు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.17,32,000/-

6) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీమతి మోసపాటి వెంకట రత్నమ్మ, భర్త. ఎమ్ మాధవరావు, ఇంటి నెం.21-09, చౌటపాలెం గ్రామం మరియు పోస్ట్, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523109. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్, పద్దెపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
రిజర్వు ధర : రూ.14,28,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, బొమ్మలపల్లి @ పెదచెర్లోపల్లి గ్రామం, ప్లాట్ నెం.45 మరియు 46, సర్వే నెం.55 లో 480 చ॥గు॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు.65 మరియు 66 స్థలం, పడమర : రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.47 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.44 స్థలం.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,28,000/-

7) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ పఠాన్ యేస్‌దాని ఖాన్, తండ్రి. పి.ఖలీం ఖాన్, ఇంటి నెం.16-1-87, సుల్తాన్ మొహిద్దీన్ నగర్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-523105. 2) శ్రీ షేక్ కరీముల్లా, తండ్రి. షేక్ దస్తగిరి, ఇంటి నెం.11-1-86-1, సంతోష్‌నగర్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-523105.
రిజర్వు ధర : రూ.8,84,000/- (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 17.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, సుల్తాన్ మొహిద్దీన్‌నగర్, 16వ వార్డు, డి.నెం.16-2-4/3, సర్వే నెం.865/1ఏ1ఏ2ఏ1 వద్ద 104.00 చ.గ.లు విస్తీర్ణం, ఒక అంతస్థు ఏసిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము యావదాస్తి శ్రీ పఠాన్ యేస్‌దాని ఖాన్ గారికి చెందినది. & హద్దులు : తూర్పు : షేక్ యేస్‌దానిబాషా గారి ఇంటి గోడ, విస్తీర్ణం-52 అడుగులు, పడమర : షేక్ మస్తాన్ గారి ఇంటి గోడ, విస్తీర్ణం - 52 అడుగులు, ఉత్తరం : గుర్జమ్మ కట్టా, విస్తీర్ణం-18 అడుగులు, దక్షిణం : మున్సిపాలిటీ రోడ్డు, విస్తీర్ణం-18 అడుగులు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.8,84,000/-

8) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ వంకాయలపాటి ప్రసాద్, తండ్రి. వి. శ్రీరాములు, అంతసాగరం గ్రామం, కందుకూరు మండలం, నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీ అత్తంటి నాగేంద్రరావు, తండ్రి. ఎ. నారాయణ, ఇంటి నెం.24-2-65, దూబగుంట, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105
రిజర్వు ధర : రూ.13,94,000/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
డిమాండు నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన, ప్లాట్ నెం.42, సర్వే నెం.153/2 మరియు 153/3 లో 524 8/9 చ॥గు॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీ వంకాయలపాటి ప్రసాద్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 25 అ॥ల వెడల్పు రోడ్, విస్తీర్ణం-47 అడుగులు, పడమర : కపిల బావి, విస్తీర్ణం - 53 అడుగులు, ఉత్తరం : ఇంటూరి శంకరయ్య మరియు ఇతరుల స్థలం కొంతమేర మరియు 1వ బటమ్ కొంతమేర విస్తీర్ణం-97 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.41 స్థలం, విస్తీర్ణం-104 అడుగులు.
ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.13,94,000/-

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్